# పొద్దు తిరగని పువ్వు

స్నానాలరేవు సందడిగా వుంది. ఆ రోజు శివరాత్రి. పుణ్య స్నానాలు జోరుగా సాగుతున్నాయి. సునంద మంచినీటి బిందెని కింద పెట్టి ఇందుపు కాయ అరగదీసి ఆకులో పెట్టుకుంది. రెండుచేతులూ తలకట్టులోకి పోనిచ్చి జుట్టుని పాయలుగా విడదీసి సాపు చేసి సిగలా చుట్టుకొంటుంటే పుణ్య స్నానాలకు వచ్చి రేవులో దిగిన ఇద్దరి మగచూపులు, పొంగిన ఆమె గుండెల మీద పడ్డాయి.

'శివిగాడి పెళ్లాంరోయ్'' తస్పదియ్యా కొబ్బర్నపుజండల్లేవుంది'' అంటూ గుటకలుమింగాడు



పి. శ్రీనివాస శాస్త్రి

పెద్ద కథ

ఒకడు చూపుడువేలుతో రెండోవాణ్ని పొడుస్తూ.

వప్టా నుంచి రేవులోకి దిగి ''శివ...శివ'' అంటూ బుడుంగున మునగబోతున్న సునంద చెవిన పడ్డాయి ఆ మాటలు.

ఆ రెండోవాడు మొలలోతు కాలవ నీళ్లలో అటూ భక్తీ, ఇటు రక్తీ— ఏది కావాలో తేల్చుకోలేక పోతున్నాడు. పుణ్యస్నానం తాత్కాలికంగా వాయిదావేసుకున్నాడు. నీళ్లలోంచి జలదేవతలా లేచిన సునందని గుడ్లప్పగించి చూస్తూ వుండిపోయాడు.

సునంద స్నానం కానిచ్చింది. బిందెని నీళ్లతో నింపి ఇండుపకాయతో సహా ఆకుని నీళ్లలో ముంచి బిందె నడుముకి ఆన్చి రేవుమెట్లు ఒక్కటొక్కటే ఎక్కుతోంది.

చూడరా.. ఆ పిరుదులు చూడు... చెక చెక' రక్తిలో మూడు మునుగులు మునిగి లేచినట్లున్న తన్మయత్వంలో సౌందర్య పిపాస భళ్లున కక్కాడు నెంబర్ వన్.

''పాపం.. ఆ అందమంతా వేస్టు. తాపంతో పొంగులన్నీ అవ్వాల్సిందే రోస్టు'' సౌందర్య పిపాసకి పైత్యపు కవిత్వధోరణి జోడించాడు రెండోవాడు.

రేవునాలుగో మెట్టు మీదున్న సునందకి ఆ మాటలు వినిపించాయి. ఐదో మెట్టు ఎక్కి గిరుక్కున తలతిప్పి వీలయినంత తీక్షణంగా చూసింది సదరు భక్తులకేసి.

అంతచెట్టు మగాళ్లిద్దరూ కుందేళ్లైపోయారు.

అర్జంటుగా శివశివ అంటూ ఇద్దరూ ముక్కులు మూసుకుని రేవులో మునిగారు.

రఃలోగా సునంద కాలవ గట్టు వెంబడి రోడ్డు దాటి ఇంటిదారి పట్టింది.

బిందె బరువుని నడకలో అదుపు చేస్తున్నపుడు అడుగులు చిన్నవిగా పడ్తాయి. బిందెలో నీళ్లుతొణికి కిందకి దూకడానికి ఆత్రపడుతుంటాయి. అలా నీళ్ల
సవ్వడి వింటూ తడిసినచీరతో నడుచుకుంటూపోవడం ఆమెకెంతో ఇష్టం. ఒక్కోసారి నడుస్తున్నదల్లా చటుక్కున వెనక్కితిరిగి పొడిమట్టిమీద తన అడుగులు చూసుకుంటూ ఉంటుంది. ఎవరో తన వెంట పడినట్లు ఊహ పోయి మురిపెంగా నవ్వుకుంటుంది. ఆ అడుగుల ఆనవాళ్లు లెక్కకడుతూ! చూస్తుండగానే అవి ఆరిపోతాయి. ప్చ్ అని నిరాశలో పడుతుంది. మళ్లీ అడుగులో అడుగులు.

అప్పుడు సనసన్నగా ఆమెకి గుర్తుకొస్తాడు మూడక్షరాల మొగాడు... మొగుడు.

మెడ తడుముకుంటుంది. మంగళసూత్రం ఉన్నాను అని గుర్తుచేస్తుంది. ఇంటికెళ్లాక పొడి బట్టలు కట్టుకుని తలదువ్వుకుని, పూలుపెట్టుకుని, తిలకం దిద్దుకోవాలి, అనుకొంటుంది! నా మొహం పూలు మర్రోజుదాకా నాతల్లో వాడిపోవలసిందే కాని, సార్థకం ఏదీ, అనుకుని నిట్టూరుస్తుంది.



# సరికొత్త ప్రార్థన

ఆంగ్లమూలం: పి.ఏ.సి.రావు

ఎక్కడైతే నా శిరసు సగర్వంగా ఎత్తి నిలబడగలనో,
మనసులో జాతీయ భద్రతా చట్టం భయం ఉండనే ఉండదో,
ఎక్కడైతే పేద ప్రజానీకంపట్ల మంత్రులు ప్రగాఢ సానుభూతి చూపుతూ విదేశీ కార్లలో
తిరుగుతూ, అవినీతి పరులుగానూ, అహంభావులుగానూ ఉండరో,
ఎక్కడైతే విసుగూ విరామమెరుగక పనిచేసే వారు లంచాల కొరకు చేతులు చాచరో,
ఎక్కడైతే ప్రధానమంత్రులు తమ వంశపారంపర్య పాలనే ధ్యేయంగా కృషి
చేయకుండా హేతుబద్ధంగా జాతిప్రయోజనాల కోసం కృషి చేస్తారో,
ఎక్కడైతే ఒక వైపు మిలమిలలాడే కనుల బాలలు మందులకు డబ్బులేక మరణిస్తుంటే,
దేశ నాయకులు విదేశీ పర్యటనల సందర్భంగా తమతోపాటు
ఒక వైద్య నిపుణుల బృందాన్నీ, నర్సులనూ, బంధువులనూ తరలించుకొనిపోయి ఖరీ
దైన చికిత్స కొరకు వెళ్లరో,
ఎక్కడైతే నిత్యావసర వస్తువులు చౌకగా, ఎప్పుడు పడితే అప్పుడు చౌక ధరల
దుకాణాల్లో రాళ్ల మట్టి కలుపకుండా, కొలతల్లో మోసం లేకుండా దొరుకుతాయో,
ఎక్కడైతే షేవింగ్ క్రీమ్ ట్యూబ్‌ల్లో సగానికి పైగా గాలి మాత్రమే నింపకుండా
ఉంటారో,
ఎక్కడైతే వైద్య కళాశాలల్లో సీట్లు ఎక్కువ డబ్బిచ్చిన వారికి వేలం పాటలో ఇవ్వరో,
ఎక్కడైతే బ్రిడ్జిలు, డామ్‌లు కట్టడానికి ఉంచిన సిమెంట్,
ఎక్కువ లాభానికి బిల్డింగ్ కంట్రాక్టర్లకు అమ్మి వేయరో,
ఎక్కడైతే పోలీసులు బెదిరింపులకూ, ప్రమోషన్ లాలింపులకూ లొంగిపోయి తమ
కర్తవ్యాన్ని మరచి, అధికారంలోవున్న పార్టీకి వ్యవస్థీకృత గూండాలుగా మారిపోకుండా
ఉంటారో,
ఎక్కడైతే స్వేచ్ఛావాణి కిరాయి గుండాల చేత అణచివేయబడదో,
ఎక్కడైతే దేశ భక్తి అనేది తామ్రపత్ర స్వీకరణ, పెన్షన్ల స్వీకారం, వృత్తి కళాశాలల్లో
పిల్లలకూ, మనుమలకూ రిజర్వేషన్ల సౌకర్యంగా దిగజార్చబడకుండా ఉంటుందో,
ఆ స్వేచ్ఛాస్వర్గంలోకి—ఓ నా తండ్రీ నా దేశాన్ని మేల్కొలుపు!

(టాగోర్ – 'వేర్ ది మైండ్ ఈజ్ విథౌట్ ఫియర్' ఉత్తేజంతో)

అనువాదం: కొత్తపల్లి రవిబాబు

"నాకందరూ ఉన్నారు. అత్తా, మామ, మొగుడూ అన్నీ వున్నాయి పసుపుతాడూ, తిలకం, పూలూ.

కానీ ఆ ఒక్కటే లేదు. అదే కావాలి. అతనూ పెనిమిటయితే రాకూడదూ.. ఒక్కరాత్రి ఒక్కరోజు జీవితానికి పండగ.... ఛీ.. ఏట్లోపడి చచ్చిపోతాను.. మహాపుణ్యవతి పునిస్త్రీచావు చచ్చిందంటారు కనీసం.."

ఆమె ఆలోచనలు అలాగే ఆకాశపు ఔత్తులో, పాతాళపు లోతులో చూస్తూ సాగిసాగి ఆగేసరికి ఇల్లు ఎదురుగానే నిలబడివుంటుంది జైలుకి మల్లే! మామగారు వీధరుగుమీద పుగాకుకాడ సదును పెట్టుకుంటూ అప్పుడనగా వెళ్లావు! ఇప్పుడా తగలడ్డం. వంటింట్లో ముసల్ది చెప్తే వినదు. చెయ్యికాల్చుకుంటుంది ఏం తంటాలు పడుతుందో చూసి తగలడు వెళ్లు" అని గసురుతాడు.వంటింట్లోంచో పడకటింట్లోంచో కీళ్లుసడలిన అత్తగారు సణుగుతూ వుంటుంది.

సునంద మామగారి పేరు సుబ్బావధాని. వాళ్ల పూర్వీకులు జంధ్యపోగులు వడుక్కుంటూ, మంత్రాలు చదువుతూ జీవితాలు కానిచ్చారు. ఆయనకు నాలుక్కుంచాల కొబ్బరితోట వదిలిపెట్టారు.

ఆయన భార్య పార్వతమ్మ ఆమె ఏటా కాన్పుమీద కాన్పుగా పిల్లల్ని కంటుంటే ఆయన ఒకే ఒక్క బిడ్డనే రక్షించుకోగలిగాడు. ఆ కొడుకొక్కడూ ఇల్లునీ, ఇల్లాలినీ విడిచి వెళ్లిపోవడంతో ముసలి శివపార్వతులిద్దరూ ఒకరి కొకరు బరువన్నట్టుగ్గా కాలక్షేపం చేస్తున్నారు.

లంకంత కొంపలో అత్త మామల సేవలో సునంద యవ్వనం ఉనికి మరిచిపోతుంది. మళ్లీ ఆమె ఆలోచనలు జీవంపుంజుకునేది ఇంటి నుంచి రేవుకీ, రేవునించి ఇంటికీ ఈ మధ్యలోనే.

కానీ ఈ శివరాత్రి ఉదయం.

కాలువలో భక్తుల మాటలకు కోపం తెచ్చుకుంది కానీ ఆ కోపం ఎంచేతో ఇట్టే మాయమైపోయింది పెనిమిటి గుర్తుకురాగానే. "ఉండీ లేనివాడు. అందుకే అలా మాటలు పడుతున్నాను. ఈ అవమానం అంతా ముత్యాలమ్మతల్లీ అతన్దే" అనుకుని సమాధానపడింది.

పొడిమట్టి మీద తన అడుగుల తడి చూసుకోవాలనిపించింది ఆమెకి. వెనక్కి తిరగింది. అడుగుల ఆనవాళ్ల లెక్కబెడుతూ ఎవరో తనని కోరి వెంట బడినట్టు ఊహించుకొని మురిపెంగా నవ్వుకుంది.

నీవెంట బడ్డాను నిజంగానే అన్నట్లు సైకిలు నడిపించుకుంటూ వస్తున్నసీతప్ప చెయ్యి ఊపినవ్వు హఠాత్తుగా మొహానికి పులుముకున్నాడు.

సునందకి గుండెలు జివ్వుమన్నాయి. హఠాత్తుగా గాలి చల్లబడిపోయినట్టు వెన్ను జలదరించింది. గిరుక్కున తిరిగి నడకవేగం పెంచింది. నీళ్ల బిందెలో ఇమడం మేమని మొరాయిస్తున్నాయి. గల గలల అల్లరి ఆరంభించాయి. సునంద అలుసు కనిపెట్టి తొణికేనీళ్లు తొణికిపోతున్నాయి!

కొంప చేరేసరికి అరబిందె మిగుల్తుంది ఈ లెక్కన.

అత్త తిట్టిపోస్తుంది అని భయం వెన్నంటడంతో నడక వేగం తగ్గించింది.

"పిల్లా.. కాస్తాగు" అంటూ సీతప్ప సైకిలు రివ్వున నడిపి సైకిలుచక్రం ఆమె దారికి అడ్డంగా ఓ కాలు పెడలు మీదా, రెండోకాలు నేలమీదా ఆన్చి పొగరుగా నిలబడ్డాడు.

అతను అలా చేయడం అది ఎన్నో సారో గుర్తు రాక చటుక్కున కోపంపొంగి సునంద వణికిపోయింది.

"నీకో శుభవార్త.. ఈ సీతప్పంటే అలా భయపడకు..ఊరి మొత్తానికి మంచీ చెడ్డా మోసుకువచ్చేది హోలుమొత్తానికి నేనే. పిల్లా అన్నానని కోప్పడిపోకు. నువ్వు పిల్లవి కాకపోతే తల్లివెలా అవుతావు పాపం. అవునుగాన్లే... ఇదిగో నీ మొగుడే కాబోలు రాశాడో ఉత్తరం అంటూ ఓ కవరు అందించాడు సీతప్ప. మళ్లీ సైకిలు ముందుకు దూకిస్తూ "మీ మామ నడిగేవు చదివిపెట్టమని. గుట్టూరట్టూ నేర్చుకో. ఒంటరిగా చదువుకో అని కేకేసి వెళ్లిపోయాడు.

కనిపించినప్పుడల్లా ఇదే మాట. నీ మొగుడు

రాశాడు పిల్లా ఉత్తరం అంటూ ఒకటే ఆసికాలు. ఈరోజు నిజంగా కవరందిస్తుంటే వెర్రిపిల్లలా అందుకున్నందుకు సునందకి హఠాత్తుగా అవమాన భావం ముంచుకొచ్చింది. ఆ కవరులో రాయని మొగుడు ఉత్తరం ఆమెని మరుక్షణంలోనే ఉద్వేగంలో ముంచింది. అది ఆనందమో విచారమో తెలియదు. తడికొంగు ముఖానికి ఒత్తుకుని ఏడ్చేసింది.

* *** *

విశాఖ పట్టణం దగ్గర సముద్రంలో తుపాను కన్నేసిందట. చెట్లు దయ్యంపట్టినట్లు ఊగిపోతున్నాయి.

గాలి... వాన... మెరుపులు. బీభత్సం.

సుబ్బావధాని వీధరుగు మీద వణికిపోతున్నాడు. ఈ గాలి ఉధృతికంటే కొబ్బరికాపు నాశనమవుతోందన్న భయమే ఆయనని ఎక్కువుగా బెదరగొట్టి వణికిస్తోంది.

సుబ్బావధానికి రోజువిడిచి రోజు పొగాకు కుంపటిసెగమీద పదునుగా కాల్చి, మట్టిబొచ్చెలో సున్నపుమాత్రలు, కావిన నెయ్యివేసి కాల్చిన పొగాకు, అందులో విరివి కర్రతో నూరి శుభ్రమైన ముక్కుపొడుం తయారుచేయడం తెలుసు. జంధ్యాలు వడికి మంగళవారం మార్టేరు సంతలో పావలాకి చొప్పున అమ్మడం తెలుసు. ముక్కుపొడుం ఖర్చుకి అలా డబ్బు సంపాదిస్తాడు. కాలక్షేపానికి కాలక్షేపమూను. ఇక పెళ్లాం తనూ కోడలూ నోటికి చెయ్యి అందించుకోవాలంటే కొబ్బరి తోటే గతి. పైసా సంపాదనంటూ ఏమీలేదు. మంత్రాలురావు.

ఆరోజుముక్కుపొడుం నూరుకొంటున్నాడు.

సునంద పొగాకు కుంపటిసెగమీద కాల్చి అందిస్తోంది.

పార్వతమ్మ పెద్ద గదిలో మూలుగుతోంది.


ఉన్నట్టుండి ఆకాశం లోకంమీద నల్లదుప్పటిలా పరుచుకుంది. ఉరుములు.. మెరుపులు....గాలి

''అయ్యో కొబ్బరికాయలు.. మట్టలు.. డొలకలు'' అంటూ సుబ్బావధాని ముక్కుపొడుం బొచ్చె సావిట్లో వదిలేసి దొడ్లోకీ, దొడ్లోంచి వీధరుగు మీదికీ పరిగెట్టి నిండా తడిసి చలికీ, భయానికీ వణికిపోతూ వీధరుగుమీద చతికిలబడి కూర్చున్నాడు.

సునంద ముక్కుపొడుం నూరడం పూర్తి చేసి డిబ్బీలోకి పట్టించి కుంపటి ఆర్పేసి మామగారికి పొడుం కాయ అందించింది.

''తోటనాశనం.. కొబ్బరి కాపంతా రాలిపోయి వుంటుంది. బొండాలైనా ఉన్నాయో చెట్టుకిందా ళ్లు ఎత్తుకుచక్కపోతున్నారో అంటూ సుబ్బావధాని నసుగుతున్నాడు.

అన్నింటికీ నువ్వే దిక్కు అని కోడలికి మొక్క




డం ఆయనకి తెలీదు. ముసలి ముండావాళ్లం. మా వల్ల ఏం చేతనవుతుంది. ఆ కాస్తపనీ చేసిపెట్టక గుడ్లప్పగించి నిలబడతావేం?'' అయినదానికీ కాని దానికీ ఆయనది అదే భాష.

మామగారి సణుగుడుకి అర్థం తోటలోకి వెళ్లడానికి కొబ్బరి కాయలూ అవీ పోగేసి జాగ్రత్తగా ఇంటికి చేరేయాలి అనే. తప్పతుందా అనుకుని సునంద గాలివానలో తోటదారిపట్టింది. బయల్దేరి నాలు గడుగులువేసిందో లేదో—

''ముసల్ది మూలుగుతోంది. రొంపా జ్వరమూను. కషాయం ఇచ్చావా దానికి?'' అని కేకేశాడు వెనకనుంచి సుబ్బావధాని.

మళ్లీ వెనక్కివచ్చి కుంపటి వెలిగించి కషాయం చేసేసరికి గాలివాన తుపానయి కూర్చుంది.

ఈ కొంప కూలిపోతుందేమో అని చూరుకేసి చూసి నిట్టూర్చి మళ్లీ నెత్తిమీదికి చేతులు పోనిచ్చి దిగాలుగా వీధరుగుమీద చతికిలపడ్డాడు సుబ్బావధాని.

జోరుగాలికి ఊగిపోతుంటే సునంద తోటదారి పట్టింది. మట్టిరోడ్డు బురదమయమయిపోయింది.

ఇరుపక్కలా తుప్పలూ, ముళ్ల కంచెలూ వాటి మధ్యనుంచి ఆశగా ఆకాశంలోకి ఎగసిన చెట్లూ.

వర్షంయావత్తూ గాలివేగానికి విజృంభించింది.

ఓ మేకపిల్ల తుపానుధాటికి చూస్తుండగానే ఎగిరి ముళ్లకంచెలో ఇరుక్కుంది. ఎక్కడో చెట్టు కొమ్మ విరిగి ఎగిరొచ్చి కంచెమీద బలంగా పడింది ప్రకృతి వికృతరూపానికి హడలిపోతూ సునంద బెదురుగా జాగ్రత్తగా అడుగులేస్తోంది. కాళ్లు మట్టిలో కూరుకుపోతున్నాయి.

ఓ కుర్రాడు నెత్తిన గోనుబరకం, నోట్లో ఆరిన బీడీ, పెట్టుకుని అంత వర్షాన్నీ, గాలినీ లెక్క చేయకుండా పెద్దగా గొంతెత్తి ''చెల్లియో.. చెల్లకో...త

మసేసిన ఎగ్గులు'' అని పాడుకుంటూ వాపోతున్నాడు.

ముళ్లకంచెలో మేకపిల్ల ఆర్తనాదం సునందని వెన్నాడుతోంది. గుండెలు అవిసిపోయేలా ధఢ్‌మని చప్పుడయ్యింది. ఓ చింతచెట్టు వేళ్లతో సహా పెకలించుకుని పూజారిగారి ఇంటి గోడమీద పడింది. గోడ దబ్బున కూలింది.

నిజంగా తమ ఇల్లే కూలిపోయినట్టు ఊహించుకుంది సునంద. అత్తమామలిద్దరూ ఆ కూలిన ఇళ్ల గోడల కింద సజీవంగా సమాధి అయిపోయినట్లు తుపానులో పీడకల.

హఠాత్తుగా తను ఒంటరిదై పోయినట్లు, దిక్కు లేనిదైపోయినట్లు భ్రాంతి.

''గాలివానలో.. వాన నీటిలో పడవ ప్రయాణం..''

అదేదో సినిమా పాటని సునందకి తెలుసు. ఎవరో దాన్ని పాడుకుంటూ వస్తున్నారు. వెనక్కి తిరిగి చూస్తే సీతప్ప...

సునందకి గుండె ఈసారి ఝల్లుమనలేదు.

తనకి నీలంకవరు 'నీ మొగుడు రాశాడంటూ ఇచ్చిన సీతప్ప. సీతప్ప మంచివాడు కాడట. మనీ ఆర్డర్లు కొట్టేసి అదేమని నిలదీస్తే ఆ డబ్బుకి కాగితం రాసిచ్చాడట మునుపు.

కావచ్చు. కానీ అతను చెడ్డవాడంటే తనకు నచ్చదు.

అత్తామామా ఈ తుఫానులో ఇల్లుకూలి చనిపోయినట్టూ, తాను వీధిన పడిపోయినట్టూ పీడకల కంటున్న సమయంలో హాయిగా పాడుకుంటూ కనిపించిన సీతప్ప...

ఆరోజు కాలవ నుంచి నీళ్లు మోసుకొస్తూ పెనిమిటి మొహం గుర్తుచేసుకుందామనుకొనిగుర్తురాక ఏడుపొచ్చినపుడు కనిపించి కవరందించినసీతప్ప.

తన ఆలోచనలకీ, అతను అగుపించడానికీ

మధ్య ఏదో సంబంధం వుంది. అతడు చెడ్డవాడని ఊరంతా అనుకోడం తనకి నచ్చదంటే అందుకేనేమో!

"తీరమేమిటో.. గమ్యమెక్కడో తెలియదు పాపం"

సీతప్ప పాట మరీ దగ్గరయ్యింది. ఆ పాటేది తన గురించే ననిపించింది.

సునంద నడకవేగం పెరిగింది. ఆమెని ఒరుసుకుంటూ ముందుకువెళ్ళిన సీతప్ప సైకిలు దారి కడ్డంగా ఆగింది. సైకిలుమీద నుంచి ఓ కాలు నేల మీద ఆన్చి పిల్లా ఎక్కడికి?" అని అడిగాడు సీతప్ప.

నీకెందుకు, మాటని కట్టెవిరిచి పొయిలో పెట్టినట్లు విరిచి విసిరింది సునంద. కానీ ఆ ఫోర్సంతా తుపానుహోరులో వినపడకుండానే పోయింది.

సైకిలుకి స్టాండువేసి అతను ఎదురొచ్చి నిలబడ్డాడు.

'నీకో విషయం చెప్పాలి. కాదు మాట్లాడాలి.' తడిసి నుదురంతా చిందరవందరంగా పరుచుకున్న జుట్టుసందులోంచి చురుగ్గా చూస్తూ అన్నాడు సీతప్ప. ఆ మాట సునందతో అనే అవకాశం ఇలా తుఫానులో వచ్చినందుకు కలిగిన సంతోష భావంకింద మత్తుగా నలిగిపోయింది వాక్యం.

"ఏమీ వినిపించటం లేదు" గట్టిగా అరిచింది సునంద. పాపం.. నిజమే ఆ మాటైనా అతనికి వినిపిస్తేగా?!

"ఎవరైనాచూస్తే బాగుండదు అడ్డులే" అంది గొంతు పెగల్చుకుని మళ్లా.

సీతప్ప అప్పటికీ తప్పుకోకపోవడం తో సునంద నుదురుకొట్టుకొని తలమీద కొంగు సర్దుకుని రోడ్డువారకి జరిగి ఒకే ఒక్క పెద్ద అంగతో అతని సైకిలు దాటి ఓరగా చూస్తూ విన్నగా వెక్కిరించి చెకచెక వెళ్లిపోయింది.

ఆ తుపాను వాళ్లిద్దరికీ నచ్చినట్టే వుంది!!

* *** *

దెయ్యాల సభ జరుగుతున్నట్టుంది తోటలో!

కొబ్బరికాయలూ, పువ్వులూ, బోండాలూ రాలిపోతున్నాయి. మట్టిలో ఫట్టున ఊడిపడుతున్నాయి.

డొలకలు జారిపోతూ అక్కడివి ఇక్కడికీఇక్కడివి అక్కడికీ ఎగిరొస్తున్నాయి.

పట్టపగలు చీకటి ఊరిని చుట్టేయడం తోట లోంచి చూస్తే పెద్ద గుబులుగా వుంది సునందకి.

ఆకాశంలోకి చూస్తే రాక్షసిమూకల్లే జుట్లు విరబోసుకున్నట్లు మేఘాలు. వానజోరు తగ్గి చినుకులు వలికి మొద్దుబారిన శరీరంమీద పడుతున్నాయి

సునంద తోటంతా తిరిగి కొబ్బరి కాయలు, చితుగులు, మట్టలూ ఏరిపోగులు పెడుతుంది.

గుబులేగాని ఆమెకి భయం లేదంటే కారణం వుంది. గాలివానలో.. వాననీటిలో ఆమె ఒంటరివి కాదు. పక్కన సీతప్ప తోడున్నాడు.

'రకంవోరి మనిషి'లా వుంటుందతని వేషం. తడిసిన గ్లాస్కో చొక్కాలోంచి పచ్చటిఛాతీ బింకంగా తన్నుకొస్తుంది. తుపానుని పిడికిట్లో అదిమిపట్టి బంధించి ఈ తోటలోంచి నరసాపురం దగ్గర సముద్రంలోకి విసిరేసేవాడిలా ఉన్నాడు అనుకుంది సునంద.

బాగున్నానా సిగ్గులేకుండా అడిగాడు. పైగా నవ్వు కూడాను.

ఇలా నావెంట తిరుగుతుంటే ఎవరైనా చూస్తారు అంది సునంద.

అయినా పెళ్లయిన దాన్ని. నాతో ఏమిటి నీకు? అని నవ్వింది. ఆమాట ఎలాఅనగలిగానా అని ఆశ్చర్యపోయింది.




పెళ్ళయిన వాళ్లు బాగుండరేమిటి? నువ్వెంత చక్కా వుంటావో నీకేం తెలుసు?"

బాగుండడమే నాకు ముఖ్యం? గుణం సంగతి. అయినా నువ్వు మనియార్డర్లు కొట్టేస్తావటగా?"

"మీ మామ చెప్పేవుంటాడు నీకు"

"తెలుసులే నీ సంగతి"

నీకు ఇష్టంవుండదేమో అని అలాంటి పనులు మానేద్దామనుకుంటున్నాను"

"నేను ఏం చెయ్యమంటే అది చేస్తావా?" రెట్టించి అడిగింది సునంద.

నీకు రాసిన ఉత్తరంలో ముందే చెప్పానుగా. చేస్తాని..."

నన్ను లేవదీసుకుపో.. అనబోయి పాపం సునంద నాలిక చివర ఆగిపోయింది ఆమాట.

హఠాత్తుగా సీతప్ప ఆమె చెయ్యిపట్టుకున్నాడు. సునంద విదిలించుకోలేదు.

సీతప్ప కూడా అక్కడితో ఆగిపోయాడు.

ఈ వూరంటే రోతగా వుంది. నువ్వు సరే నంటే పట్నం పారిపోయి హాయిగా బతుకుదాం. నాకు హైదరాబాద్‌లో ఫ్రెండ్స్ ఉన్నారు. సునంద చెప్పబోయే దానిమీదే బ్రతుకంతా ఆధారపడి వున్నట్లు బేలగా చూశాడు సీతప్ప.

మొహం ఆనవాలు తెలియని భర్త.

మూలిగే అత్త.

సణిగే మామగారు..

ఇల్లు కూలితే వీధినపడే తనూ.. ఇవన్నీ గుర్తుకొచ్చి సునంద చేతుల్లో ముఖం దాచుకుంది.

తానేదో భయపెట్టాననుకొని సీతప్ప వెనక్కి జరిగాడు బెదురుగా.

సునంద చేతులు తప్పించి అతని కేసి చూసింది

అప్పుడు ఆకాశంలో మెరుపు మెరిసింది.

ఆ మెరుపు ఆమె కళ్లలోదే!

* *** *

ఇల్లు అనే ఇరుకుజైలుకంటే ప్రపంచం అనే విశాలమైన జైలుకి మారడానికి ఎందుకింత భయం?

సునంద కొన్నివందలసార్లు ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చేసింది. ఏమీ భయపడవద్దని, పైగా సంతోషపడాలని, సంతోషపడదాం అని నిర్ణయించుకుంటే వస్తుందా సంతోషం!

ఆ సంగతేమీ సునందకి తెలీదు, ఎందుకంటే ఇంతవరకూ సంతోషం ఆమె అనుభవంలోకి పూర్తిగా రాలేదు. రావాలంటే... పోవాలి... వెళ్లిపోవాలి... సంతోషపెట్టడానికి సిద్ధంగా ఉన్న సీతప్పతో! అతను పెట్టిన ముహూర్తం ఈ రోజుతెల్లవారుజామునే

తెగించి ఆ నిర్ణయానికి వచ్చిన తర్వాత ఈ రాత్రి తెల్లారుతుందా? అని భయం పెట్టుకుంది.

కిటికీలోంచి ఆకాశంలోకి చూసింది.

తుఫాను తెప్పిస్తాను అని భయపెడుతున్నట్టుంది ఆకాశం.

సావిట్లోంచి ఏడుపులు వినిపించాయి.

గది గుమ్మం తలుపుచాటున నిలబడి సావిట్లోకి చూసింది.

ఒకకొత్త మనిషి నిలబడి ఉన్నాడు. వయస్సు 30, 35 సంవత్సరాల మధ్య ఉంటుంది.

పార్వతమ్మ అతన్ని కావలించుకుని బావురుమంటోంది. సుబ్బావధాని అవిణ్లే ఊరుకో... ఊరుకో.. అంటూ ఓదారుస్తున్నాడు. కాని ఆయనే ఊరుకోలేకపోతున్నాడు. గొంతు బొంగురుపోయింది అదంతా దుఃఖమో సంతోషమో తెలియటంలేదు. సునంద మనస్సు ఏదో కీడు శంకించింది.

"ఈ రాత్రి తెల్లారుతుందా?" అని ప్రశ్నించుకుంది మరోసారి.

"కట్టుకున్న దానిమీద లేకపోతే కన్నదాని మీద అయినా ఉండద్దురా అభిమానం..."ఆ కొత్తమని

షిని కుదిపేస్తూనే లేస్తోంది అత్తగారు.

"బ్రతికి ఉన్నావో లేవో కూడా తెలియదు... ఎక్కడకి పోయావురా నాన్నా మేమేం పాపం చేశామనీ" ముసలావిడ కన్నీళ్ల కట్టతెగని ప్రవాహం అయింది.

అతను చాలా నిర్లిప్తంగా నిలబడి ఉన్నాడు.

"అమ్మాయ్ సునందా ఇలారామ్మా" అని మామగారు తననే పిలుస్తుంటే గుమ్మందాకా వచ్చి నిలబడింది సునంద మడిబట్ట విడిచి చీర మార్చుకోలేదని కూడా మరచిపోయి.

"మడిబట్టతో ఉన్నానని ఆగిపోయావా! పరాయివాడేం కాదు. ఇలా రామ్మా ఇవతలికి..."

మామ్మగారి పిలుపులో అనుకోని ఆప్యాయతకి సునంద ఇబ్బంది పడిపోయింది. ఈ ఆగంతకుడి రాకకీ, అత్తఏడుపులకీ, మామగారి పిలుపులో ఆప్యాయతకీ ఉన్న సంబంధం ఏమిటో ఆలోచిస్తే ఆమె గుండె ఝల్లుమంది.

"ఈ రాత్రి తెల్లారుతుందా?" అనుకుంది బెదురుగా.

"ఇదిగో మా అబ్బాయి...అదే.. నీ పెనిమిటి.. మా శివుడు... మా శివుడొచ్చేశాడు... నీ పసుపు కుంకుమలు గట్టివి..."

పట్టపగలు ఊరిని చుట్టేసిన చీకటి... ముళ్ల కంచెలో మేకపిల్ల ఆర్తనాదం...

ధనామని కూలిన గోడ...

ఆకాశం ఉరిమినట్టయింది సునందకి.

ఈ క్షణం సంతోషపడాలో, దుఃఖించాలో తెలియలేదు. అతనే తన పెనిమిటి!

తలెత్తి సూటిగా చూసింది అతని కళ్లలోకి అతడిని అంతకుముందు చూసిన జ్ఞాపకం లీలగా మెదిలింది కానీ ముఖం గుర్తురాలేదు.

"అమ్మాయ్... సునందరా యిది.. ఇన్నాళ్లా నీ కోసం కళ్లల్లో ఒత్తులు పెట్టుకుచూసింది" మామగారు అర్థసత్యాన్ని చూశారు. కొడుకుని కూర్చోబెట్టారు కుర్చీలో. అతని తలదగ్గర నిలబడింది పార్వతమ్మ కళ్లొత్తుకుంటూ అతని కాళ్లదగ్గర నేల మీద చతికిలబడ్డాడు మామగారు.

అతను తలెత్తి సునందని చూశాడు.

వాళ్లిద్దరి చూపులూ కలుసుకోలేదు.

"మీ అందరితో నేనో విషయం చెప్పాలి. నేనిక్కడ ఎంతో సమయం గడపలేను. రేపే వెళ్లిపోవచ్చు..." అతను కుర్చీలో ఇబ్బందిగా కదులుతూ అన్నాడు. "మళ్లీ ఎప్పుడొస్తానో చెప్పలేను... కాని నా గురించి బెంగపడకండి".

ముసలావిడ మళ్లా శోకం ఎత్తుకుంది.

సుబ్బావధాని ఆమెని కేకలేశాడు.

"ఎక్కడున్నా నువ్వు క్షేమంగా ఉంటే అదే పదివేలు. మా కడుపుతీపి ఊహించి వచ్చావు అదే పదివేలు" అన్నాడాయన కొడుకుని కావలించుకుని.

ఉండేదెక్కడ? కొలువేమిటి? జీతం ఎంత? పోనీ ఉత్తరం ముక్కయినా రాయొచ్చుగా ? ఏవేవో ప్రశ్నలు...

అతని ముక్తసరి సమాధానాలు...

ఏమీ తెలుసుకోవాలని లేదు సునందకి. తన ప్రపంచంలోకి నిష్క్రమించింది.

తనకంటూ ఆమె ఏర్పరచుకొన్నది అత్తమామలు పడుకొనే గదిలో ఓ పటాల అక్కడ ఒక చాప చిన్న ట్రంకుపెట్టె, మరచెంబు, పెట్టెలో వెలిసిపోయిన చిన్నప్పటి పెళ్లిఫోటో. అవే ఆమె ఆస్తులు, పడుకోడానికి ఓ బొంత ఉంది. అది ఆమె కుట్టుకున్నదే. దానిమీద చాలా అతుకులు ఉన్నాయి. అవి ఆమెకి ఎంతమాత్రం అవమానంగా తోచవు.

ఆ చిన్న ప్రపంచంలోకి నిష్క్రమించి, భవిష్యత్తులోకి తొంగిచూడ్డానికి సునంద ప్రయత్నించింది. ఏమీ కనపడలేదు.

ఇన్నేళ్ల అసత్యమే నిజంగా ఘనీభవించిందా?

కాదని ఆమె అనుకుంది




కాని ఈ రాత్రి గడచిన తరవాతే...

రేపు తన జీవితానికో ఉదయం...

అడుగులు చూస్తుండగా తడారిపోయినట్లుంది

"అబ్బాయొచ్చాడా మరీ!! అలా కూర్చున్నావేమిటే వెర్రిపరువా? కొంపదీసి వాకిట్లో ఉన్నావా అత్తగారు అడిగింది గొంతు తగ్గించి రహస్యంగా. లేదంది సునంద.

"బంగారు తల్లే" ముసలావిడ సంతోషంగా సునంద బుగ్గలు పుణికింది. "పెళ్లినాటి పట్టుచీర కట్టుక్కో... అలా కూర్చోకమ్మా...ఏంచేస్తాం... కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుంది! ఏదీ తప్పదు ఆడపుట్టుక పుట్టాక..."

సునంద నిక్కచ్చిగా చెప్పింది 'నాకు ఇష్టం లేదు' అని

"ఇష్టం ఏమిటే నీ మొహం" నోరు నొక్కుకుంటూ పరాచికమాడినట్లు నవ్వింది పార్వతమ్మ

"అలా నవ్వకండి మీరు మీ అబ్బాయి గురించే ఆలోచించారు. నా సంగతి పట్టించుకున్నారా... చెప్పండి..."

ఆవేశంతో సునందకి ముక్కుపుటాలు ఎగిరాయి.

"ఏమి రాద్ధాంతం వచ్చిపడిందయ్యా కొంపలో పెద్దవాళ్ల చెప్పడం చిన్నవాళ్ల వినడం అంటూ లేదు" ముసిలావిడ మళ్లీ అత్తగారైపోతూ సణిగింది.

ఏమిటి గొడవా? అంటూ సుబ్బావధాని గదిలోకొచ్చాడు.

గది మూల మోకాలుమీద తలఆన్చి ఏడుస్తూ కూచున్న సునందనీ, "కదలవేమే" అంటూ నిలదీస్తున్న పార్వతమ్మనీ చూశాడు.

"రాకరాక వచ్చాడా అబ్బాయి! మళ్లీ ఏ క్షణాన వెళ్లిపోతాడో తెలీదు. ఈ రోజు మంచి రోజు కూడాను. మడిబట్టతో తగలడక పట్టుచీర కట్టుకుని తల్లోపూలు పెట్టుకుని గదిలో తగలడమంటే నోటికొచ్చినట్టల్లా వాగుతోంది. ఎడ్డెం అంటే తెడ్డెం.." పార్వతమ్మ ఫిర్యాదు.

అవునే ఇంగితం ఉండక్కర్లా సుబ్బావధాని గర్జన సునందనకి సహనం నశించింది.

"మీకాయన కొడుకు కావచ్చు...నాకేమీ కాదు" అంది.

"నా కొడుకుని అంతమాటంటావా? వాడు నీకు పెనిమిటి కాకుండా పోయాడా? పార్వతమ్మ కోపంతో వణికిపోయింది.

సుబ్బావధానికి భార్య స్థితి కలిచేసింది. జబ్బ చరుచుకుంటూ కోడలి మీదికి లంఘించి కొప్పు పుచ్చుకుని నడుం వంచాడు. అతను పశువయిపోయాడు.

"ఆగండి" శివ గర్జించాడు.

సుబ్బావధాని పట్టువిడిచాడు. సునంద బల్లిలా గోడకు అంటుకుపోయి బొటనవేలితో నేలమీద సున్నాలు గీస్తోంది.

"ఏమిటి రాద్ధాంతం... మీరు పొండి" తల్లినీ తండ్రినీ శాసించాడు శివ.

"నీ ముఖాన ఓ ముద్దూ ముచ్చటా రాసిపెట్టి లేదురా... ఈవేళ మంచి రోజు.. నీ పెళ్లాన్ని ఎలా దారిలోకి తెచ్చుకొంటావో... మావల్ల కాలేదు" బుడిబుడి రాగాలు తీసింది పార్వతమ్మ. ముసలాళ్లిద్దరూ అక్కడనుంచి తప్పుకున్నారు.

అతను సునంద వైపు నాలుగు అడుగులు వేసి నిలబడ్డాడు. ఆమె చేతిని తన చేతిలోకి తీసుకోబోయాడు— ఆగిపోయాడు.

బైట తలుపులు వేసేసారు ముసలాళ్లిద్దరూ.

ఆ గదిలో తుఫాను చెలరేగినట్లు సునంద బెదిరిపోయింది.

గడియపడిన తలుపుల కేసి చూసి అతను నవ్వాడు.

"సునందా...నీకు ఇష్టం లేకుండా ఇక్కడేమీ జరగదు... నువ్వు స్వేచ్ఛగా ఉండవచ్చు" శివ అనునయంగా భార్యతో అన్నాడు.

# విజయానికై ఎదురుచూస్తున్నాను

జీవితంనుంచి విసిరేయబడ్డమనం
ఎటూకాని ఓ ప్రపంచంలో
వేళ్లాడుతున్నాం
మన ఉషోదయాలు ముక్కలైపోతే
చెదిరిన శకలాల్ని ఏరుకొంటూ కాలం
గడుపుతున్నాం
చీకట్లోకి తరిమేయబడ్డ మనం



అక్కడికక్కడే తచ్చాడుతూ,
వెలుతురు కోసం వెతుకుళ్లాడుతున్నాం
మన బ్రతుకుల్ని ముట్టడించే మేఘాల
గుంపుల్ని
చెదరగొట్టుకొని బైటికి రాలేక
పోతున్నాం
శూన్యం అంచుపై నిలబడి
నిశ్శబ్దరాగాన్ని ఆలపించే మనం
మనల్ని మనంగా మననేకుండా చేస్తున్న
చేష్టల చేతనల్ని అచేతనంగా చూస్తున్నాం
ఇప్పుడు మనం సరిగ్గా
ఓ బ్రహ్మ రక్కసి వాడి కోరల చివర
నిలబడి
'బ్యాలన్స్ ప్రాక్టీస్ చేస్తున్నాం
అడుగులు తడబడకుండా నిలదొక్కు
కోడానికి ప్రయత్నిస్తున్నాం
అయినా—
కాల ప్రవాహంలో కల్లోలం చెలరేగినప్పు
డల్లా
భవిష్యత్ ప్రభాతాలు చెదిరిపోకుండా
అనుభవాల మైలు రాళ్లూ
దిక్కుల్ని చూపిస్తున్న జాడలూ
నా మనోనేత్రంలో తళుక్కుమంటూనే
ఉన్నాయి
ఆశయం పతాకలో
చేవ ఇంకిపోకుండా
త్యాగాలనెత్తురు హత్తుకున్నంత వరకు
నా అంతరంగం అట్టడుగున
విశ్వాసం శ్వాస ఆగిపోనంత వరకూ
విజయానికై
నా కన్నులు నిరీక్షిస్తూనే ఉంటాయి.

శ్రీనివాస చల్లా విశ్వనాథం

సునంద ఆశ్చర్యంగా అతని ముఖంలోకి చూసింది.

అతను పెద్ద అందగాడు కాదు. సన్నగా పొడుగ్గా చామనచాయ రంగులో ఉన్నాడు. రంగు వెలిసినచొక్కా. చేతులు మోచేతికిందకి దిగి పక్కలకి వ్రేలాడుతున్నాయి. చిన్నక్రాప్ జేబులోంచి అగ్గిపెట్టె సిగరెట్లు కనిపిస్తున్నాయి. నుదురు విశాలం కానీ, ఆ కళ్లు...వాటిలో ఏదోశక్తి.

మేనరికం అని ఎప్పుడో చిన్నప్పుడు ఇతనికి సునందనిచ్చి కట్టబెట్టారు. సునందకి అప్పటికే తండ్రి లేకపోవడం, తల్లి జబ్బుమనిషి కావడం కారణం. పెళ్లయిన తరువాత సునంద తల్లి కన్ను మూసింది. అప్పటికింకా తాను పెద్ద మనిషి కాలేదు. శివ పార్టీల్లో తిరుగుతున్నాడు అప్పటికే.. ఓ సారి పోలీసులొచ్చారు ఇంటికి. అతన్ని తీసుకుపోయారు... మళ్లీ కొన్నాళ్లకి వచ్చాడు. మళ్లీ పట్టుకుపోయారు... సుబ్బావధాన్లు పార్వతీ బెంగపెట్టుకున్నారు. పెళ్లిచేస్తే దారికొస్తాడనుకుని బలవంతంగా ఈ పెళ్లి జరిపిస్తే సునంద ఇలా సమస్య అవుతుందనుకోలేదు.

ఒకసారి అతను ఇంట్లోంచి పారిపోయాడు. 'ఉద్యమం పిలుస్తోంది' అని ఉత్తరం రాసిపెట్టిపోయాడు.

అలా వెళ్లిన అతను మళ్లీ ఇదే రావడం.

సునందని చూస్తుంటే ఆమెని దగ్గరికి తీసుకోవాలనీ, తనవల్ల ఆమెకు జరిగిన అన్యాయానికి క్షమాపణ కోరాలనీ అతనికి ఉంది.

"నా భవిష్యత్తు నేను ఎంచుకున్నాను. ఈ చివరిక్షణంలో వచ్చి దానిని కూల్చకండి. దయచేసి వెళ్లిపొండి" అని చెప్పాలని ఉంది సునందకి.

ఇద్దరూ మాటలు రానివాళ్లలా అలా ఒకరి ఎదురుగా ఒకరు నిలబడి ఉన్నారు!

సీతప్ప—
ఊరవతల
తెల్లవారు జామున
నరసాపురం బస్సు ఆగేచోట నిలబడి ఉన్నాడు.

నరసాపురం ఎక్స్ప్రెస్‌లో హైదరాబాద్‌కి రెండు టికెట్లు బుక్ చేశాడు. అవి గుప్పిట్లో ఉన్నాయి. చిన్నసూట్‌కేస్ చేతిలో ఉంది. అప్పుచేసి సంపాదించిన అయిదువందల రూపాయలు జేబులో ఉన్నాయి. సునంద మీద ప్రేమ మనసులో ఉంది.

ఆమె వస్తుందా రాదా?

దూరంగా మట్టిదిబ్బ. దాని మీద ముక్కపొడిచినట్లుగా ఎవరిదో కదలిక నక్షత్రం నడిచి వచ్చినట్లు వస్తున్నారెవరో

సీతప్పలో ఆశ వెలిగింది!

ఎదురు పరిగెట్టాడు.

"సునందా"

"అవును...నేనే..."

"వచ్చేశావా..."

"ఇదిగో వచ్చేశాను..."

"టికెట్లు రెడీ...బస్సు రావడమే తరువాయి"

"రాకేం చేస్తుందీ... అదిగో అంతటి సూర్యుడే వచ్చేశాడుగా ఆకాశంలో..."

"అవును.. పొద్దుతిరిగింది..."

అదిగో ... బస్సు కూడా వచ్చేస్తోంది..."

అన్నట్టు ఎవరూ చూడలేదుగా?"

"లేదు..."

"అన్నట్టు... నీ మెడలో మంగళసూత్రం... నల్లపూసల గొలుసూ...ఏమైనట్టూ?"

"తెంపిపారేశాను..."

"అదేం?..."

"నువ్వింకోటి... ఎలాగూ కడతావుగా... ఐనా మొగుడు లేనప్పుడు అవెందుకు? ఆ ఒక్కటేగా అడ్డు? తెంపేశాను... చంపేశాను..."

సునందా?...ఏం మాట్లాడుతున్నావ్?"

"అవును... నీకు తెలీదా... రాత్రి మావారు వచ్చారు... రాత్రి ముట్టుకోకుండా కన్నుతెరిచి కాపుకాశాను... కానీ అతను చాలా మంచివాడల్లే ఉన్నాడు... నీకూ, అతనికీ మధ్య మనసు ఊగిసలాడింది. నిద్దట్లో అతన్ని చంపేశాను. ఇప్పుడు సునంద పూర్తిగా నీదే...అందుకే ఆపని చేశాను."

సీతప్ప అదిరిపడ్డాడు.

అలాగే నిలబడిపోయాడు.

అతనికి నోట మాటరాలేదు.

నిలువెల్లా వణికిపోయాడు.

టికెట్లు గాలికెగిరి కాల్వలో పడ్డాయి.

సునంద అమాయకంగా అతన్నే చూస్తూ నిలబడింది.

నరసాపురం బస్సు వచ్చి వెళ్లిపోయింది!